# నన్నేంచేయమంటావు?

★రచన: కె. వి. భద్రం★

"నేను గదిలో కడుగుపెట్టానో లేదో 'ఏమండీ ఈ పాడుసంసారం నేను చెయ్యలేను. మీరు ఏ పట్నంలోనైనా వేరింటి కాపురంపెట్టారా? లేక ఏ నుయ్యో గొయ్యో చూసుకొమ్మంటారా' అని జానకి నన్ను ఖచ్చితంగా నిలేసడిగింది."

"'ఏమిటో పాడుగోల. అసలు సంగతి చెప్పకుండా' అన్నాను చొక్కావిప్పుకొంటూ విసుగ్గా."

'పాడుగోలే! గోలకాపోతే ఏమిటి? అయినా మూడువేలకట్నం జేబులో వేసుకొని?

'ఏయ్, నీకేం తక్కువొచ్చింది? పండంటి సంసారం చేసుకోలేక, మూడువేలు మీబాబు నా నాకిచ్చింది. నన్ను నీచేతి కీలుబొమ్మవమని కాదన్నాను'

'పండుట! పాప మాయనేంచేసారు? ఏదో కావల్సినం తీస్తుంది. బి. ఏ చదివారు. సుఖపెడ్తారని చేశారుకాని....' అంది.

"అసలు సంగతేమిటి? నన్ను చంపకన్నాను.'

'ఏముంది నేనువచ్చి నాలుగురోజులు అయిందో లేదో? అప్పుడే సాదింపుమొదలు'

"లుంగీకట్టుకొని గబగబా, మాఅమ్మ శాంతమ్మగారి దగ్గరకెళ్ళి, 'ఏమిటమ్మా ఇదంతా! నన్నెక్కడికైనా పొమ్మంటావా" నిష్కర్షగా అడిగేశా"

"ఏమిటి నాయనా నిన్నేం చేయమంటావా? కాఫీతాగి గ్లాసక్కడపెట్టి చక్కాపోయింది. కాస్త తాగినగ్లాసైనా తొలుచుకోదే అన్నాను. అంతే. దాంతో సుదసురలాడుతూ వచ్చి గ్లాసు కళాయిలో ముంచి నాముందరికి విసిరికొట్టి, ఏడుస్తూవెళ్ళి మంచంమీద పడుకొంధి" అంది,

"ఏదోకొత్త, కాస్తలవాటాయే దాకానైనా, నువ్వూరుకో రాదా? అనాను మామూలుధోరణిలోనే"

"కొడుకువైన తరువాత, ఆవిదనా మాత్ర మనేందు కధికారం నాకులేదు? చెప్పు సూర్యం- దాంతో ఆవిడ రెజై పోయి, నీపిలా పెళ్ళాన్నివెనకేసు కొస్తావని కలలోనైనా అనుకోలేదు: అవును నీతప్పేముంది? నాకు కట్నంవద్దని, నీవెన్ని చెప్పినా వినక కట్నానికాసించి మేనరికంకూడా మానివేసి. ఈపట్నంపిల్లకికట్టబెట్టాను- తప్పంతా నాదే" అంది.

"ఇప్పుడు, ఈ శ్రీరంగ నీతెలు, వేదాంతాలు అన్నాను"

"అవునునాయనా అవును! నావి వేదాంతాలు, నేనెక్కడికైనా పోతాను మీరు సుఖంగా వుండి! నాకూ అదే'' అంది,

"ఏమిటా మాటలు నిన్నిప్పుడెవరు పొమ్మన్నారు: అయినా కావి, నిన్ను పొమ్మనడానికి నాకేమి అధికారముంది? అంతానీవే అనుకొంటున్నా" వన్నాను.

"అవును నాయనా. నిన్ననుకొంటే యేం లాభం? తప్పంతా నాదే! మహా పెంచుకోపోతే ఇబ్బందేమీ లేదు; పిల్లలున్న వెళ్ళప్పుడు సుఖపడి చస్తున్నారా? అని ఆయనెన్ని చెప్పినా వినక, మంచివాడవు, వంశంలోని వాడవు చెప్పినమాట వింటావని పెంచుకొన్నాను ఏదో కొడుకు, కోడలు సుఖపెడ్తారు, కృష్ణారామా అనుకొంటూ కూచుందా మనుకొన్నాను. కాని, నీవిలా మార్తావని కలలోనైనా అనుకోలేదు; ఆయనా గుటకాయస్వాహా అయ్యారు. నీవూ, యిలామారేవు" అని లెక్చర్లు మొదలెట్టింది.

"దాంతో, అక్కడుండలేక పోయాను. గబగబా నాగదిలోకొచ్చి చొక్కా తొడుక్కొనిక్కడకు వచ్చేశాను: జానకి, మాఅమ్మ అడ్డువచ్చినా వినక తోసేసి వచ్చేశా"

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు? చెప్పు సూర్యం- ఆయింట్లో వాళ్ళిద్దరూ వుండమసంభవం? ఆవిడ్నిక్కడ వదిలిపెట్టి ఏపట్నంలోనైనా కాపురం పెడ్దామంటే, పాపమావిడ నామీదే ఆశ పెట్టుకుని కూచుంది, పోనీ. ఏలాగో అలాగిక్కడుందామంటే రోజూ ఈగోల నేపడలేను. లేకపోతే నీఆస్తి నీయిష్టమొచ్చినట్లు చేసుకో, మేమెక్కడకైనా పోతామంటే లోకులు నన్ను దుమ్మెత్తి పోస్తారు చూడండమ్మా. చదువు చెప్పించి పెళ్ళిచేసింది, అవుసరం తీరిపోయిం తరువాత, రెక్కలొచ్చినట్లు పెళ్ళాన్ని తీసుకొని పోయాడు అలావుంటుంది లోకం, అంటారు, ఆయినాకాని నాకావిడ్ని విడిచిపెట్టి పోవడానికి నా మనస్సు ఒప్పుకోలేదు వాలిద్దర్నీ విడిచిపెట్టి ఎక్కడికైనా పోదామంటే ఇద్దరూ వుసూరుమనేడుస్తారని" రామారావొచ్చి సూర్యందగ్గర తన కష్టాన్నంతా చెప్పుకొన్నాడు.

"ఏమిట్రా బ్రదర్! చదువుకొన్న వాళ్ళం మనమే ఇలాగుభయపడ్తే ఏలాగు సంసారమంటే స్టూడెంటు లైపు లాంటిదను కొన్నావేమిటి? సంసారం నెత్తిమీద వేసుకొనేదాకానే తర్వాత ఏదొచ్చినా తలొగ్గాలి ఈసమస్య నీవనుకొన్నంత కష్టంకాదు ఏదో కొత్తరో ప్రతీది గోలలాగే వుంటుంది. అదే పాతవుతె మామూలుగానే వుంటుంది కొంచం వాళ్లు భయపడడానికి, పెళ్లానికి చెప్పుకొనేటట్లు పెళ్ళానికి, తల్లికి చెప్పుకొనేటట్లు తల్లికి చెప్పుకోవాలి కాని, నేనక్కడికి పోతా, ఇక్కడికిపోతా, సన్యాసిస్తానంటే సరిపోతుందా? పిచ్చిపేకడలక పోక ఇంటికిపోయి భోజనం చెయ్య" అన్నాడు సూర్యం.

సూర్యం చెప్పినదాన్ని విన్నాక రామారావు బుర్ర స్థిమితపడింది. అప్పుడు తెలుసుకొన్నాడు సంసారమంటే అలాగే ఉంటుందని.

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు 1

★

(ప్రచురణ ప్రతి ఆదివారం)

సాలుచందా .. రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

* అర సంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు
* 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు